ప్రజాశక్తి

శుక్రవారం 15 డిసెంబరు 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



మచిలీపట్నంలో వంటావార్పు, నిద్రలో ఆశాలు

అక్కడే వంట... నిద్ర...

గళమెత్తిన ఆశా వర్కర్లు





విజయవాడలో వంటావార్పు, నిద్రలో ఆశాలు



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం విజయవాడ ధర్నా చౌక్, మచిలీపట్నం ధర్నా చౌక్ వద్ద ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 36 గంటల మహా ధర్నా నిర్వహించారు. రాత్రి సమయంలో ఆశాలు వంటా- వార్పూ చేపట్టి నిరసనత తెలిపారు. ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఆశాలు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నుండి పెద్దఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. వందలాది మంది ఆశాలు చేసిన నినాదాలతో ధర్నా ప్రాంతాలు మారుమోగాయి. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశాలు డిమాండ్ చేశారు. పలు పార్టీలు, ప్రజా, కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు మహాధర్నాలను సందర్శించి మద్దతు తెలిపారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

కరువుతో అల్లాడుతున్నాం

కేంద్ర బృందం ఎదుట బాధిత రైతులు



లక్ష్మీపురంలో నీటి నిల్వ కుంటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి - తిరువూరు, గంపలగూడెం : కరువుతో అల్లాడుతున్నామని, వర్షాభావం కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, తమను ఆదుకోవాలని పలువురు రైతులు కేంద్ర బృందం ఎదుట మొరపెట్టుకున్నారు. కరువు మండలాలుగా ప్రకటించిన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు, గంపలగూడెం మండలాల్లో గురువారం కేంద్ర బృందం పర్యటించింది. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్ నేతృత్వంలోని కేంద్ర బంద సభ్యులు పొన్నుస్వామి, అనురాగ దీక్షిత్



గొల్లపూడిలో ఎండిన వరి పొలాలను పరిశీలిస్తున్న బృందం

తిరువూరు మండలంలో ఎండిపోయిన వరి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం దళితపేటలోని పత్తి పొలాన్ని పరిశీలించిన కేంద్ర బృందానికి రైతు తుంపుర మోషే గోడు వెళ్లబోసుకున్నాడు. తన ఎకరం పొలంలో పత్తి సాగుకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. తొమ్మిది ఎకరాలు కౌలుకు తీసుకుని అప్పులు చేసి మరీ ఎకరాకు రూ.28 వేలు ఖర్చుచేసి సాగుచేసిన వరి పూర్తిగా ఎండిపోయిందని రైతు దైదా రవీంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. మిర్చి, పత్తి, వరి పంటలు ఎండిపోవడంతో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, పెసర, కంది సాగు చేసుకుందామనుకుంటే కోతులు మరింత నష్టానికి గురి చేస్తున్నాయని మరో రైతు మాయిరి వెంకటరమణ బందానికి వివరించారు. తిరువూరు మండలంలో వరి 4 వేల ఎకరాల్లో, పత్తి పది ఎకరాల్లో, గంపలగూడెం మండలంలో వరి 1000 ఎకరాల్లో ఎండిపోయిందని సహాయ వ్యవసాయ సంచాలకులు కెనడీ వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సదస్సులో పలువురు రైతులు పంట నష్టాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం ఎర్రమాడు గ్రామంలో ఎండిపోయిన వరి పంటను బృందం పరిశీలించింది. ఆ తర్వాత గంపలగూడెం

(మిగతా 6లో)



గొల్లపూడిలో కేంద్ర బృందానికి వినతిపత్రం అందిస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల అధ్యక్షులు వెంకటరెడ్డి, సీతారామిరెడ్డి



విజయవాడలో

మోకాళ్లపై నిలబడి అంగన్వాడీల నిరసన

కేంద్రాల తాళాలు పగులగొట్టిన అధికారులు

(వార్తలు లోపలి పేజీల్లో)



మచిలీపట్నంలో

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం గర్హనీయమని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజులుగా అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఎంఎస్‌కెల ద్వారా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలకొట్టడాన్ని, ఆశా వర్కర్లను బెదిరించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం దాములురు, కొండపల్లి - బొమ్మల కాలనీ సెంటర్లు, నందిగామ మండలం లింగాలపాడు టూ సెంటర్లో తాళాలు పగలగొట్టారని తెలిపారు. సెంటర్ల తాళాలు పగులగొట్టడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే నాయకులను చర్చలకు పిలిచి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీల పట్ల సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

తుపాను బాధిత రైతులకు

బీమా సందేహమే !

- ప్రైవేటు బీమా కంపెనీ పర్యవేక్షణలో పంట కోత ప్రయోగాలు
- మొలకలొచ్చిన, పాడైన గింజలను తొలగించని వైనం
- ధాన్యం తూకమే ప్రామాణికం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

తుపానుకు నష్టపోయిన వరి పంట కోత ప్రయోగాలు ప్రయివేటు బీమా కంపెనీ పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఈ ప్రయోగాల్లో నీట మునిగి మొలకలొచ్చి, దెబ్బతిన్న వరి గింజలను పరిగణలోకి తీసుకోవడం లేదు. బీమా కంపెనీ ప్రతినిధి డిజిటల్ కాటాలో ధాన్యం బరువునే ప్రామాణికంగా తీసుకుని నష్టం అంచనాలు వేస్తున్నారు. ఈనేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన పంటలకు బీమా అందడంపై రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


మిచాంగ్ తుపానుకు 2 లక్షల 54 వేల 655 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు కృష్ణాజిల్లా యంత్రాంగం ప్రాథమికంగా అంచనా వేసింది. ఒక్కో ఎకరానికి రైతులు రూ.20 వేల నుంచి రూ.35 వేల వరకు నష్టపోయారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం (ఎకరాకు రూ. 6,800)తోపాటు వైఎస్ఆర్ పంటల బీమా వర్తింప చేయడం ద్వారా తమకు ఎంతోకొంత ఊరట కలుగుతుందని రైతులు ఆశిస్తున్నారు. కానీ రైతుల ఆశలపై బీమా కంపెనీ ప్రతినిధులు నీళ్లు జల్లుతున్నారు. ఇటీవల దీనికి సంబంధించి బీమా చెల్లింపులకు నష్టాన్ని నిర్ధారించడానికి డిపార్టుమెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఎకనామిక్స్ మార్గదర్శకాలను విడుదల చేయడంతోపాటు గ్రామాలవారీగా పొలాల్లో ఏఏ సర్వే నెంబర్లలో పంట కోత ప్రయోగాలు ర్యాండమ్‌గా చేయాలో జిల్లా యంత్రాంగానికి సూచించింది. దీని ఆధారంగానే జిల్లాలో 1614 ప్రాంతాల్లో పంట కోత ప్రయోగాలు చేయాల్సి ఉంది. ఈ ప్రయోగాలను ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పూర్తి చేశారు.

మెలకలొచ్చిన గింజలు తొలగించకుండానే

ఈ ప్రయోగాలన్నీ ప్రయివేటు బీమా కంపెనీ ప్రతినిధుల పర్యవేక్షణలోనే వ్యవసాయ, గణాంక విభాగాలు నిర్వహిస్తున్నాయి. జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, డివిజన్ స్థాయిలో డివిజన్ స్టాటస్టికల్ ఆఫీసర్ (డిఎస్‌వో), అసిస్టెంట్ డివిజనల్ వ్యవసాయ అధికారి (ఎడిఎ), మండల స్థాయిలో అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్ (ఎఎస్‌వో), మండల వ్యవసాయ అధికారి (ఎఓ), రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో కేంద్ర సంస్థ సూచించిన సర్వే నెంబర్లలో ఐదు ఇంటు ఐదు చదరపు మీటర్ల విస్తీర్ణంలో వరి పంటను కోస్తున్నారు. ఆ పనలను మాన్యువల్‌గా (మనుషులతో) నూర్పిడి చేసి ఆ వచ్చిన గింజల మొత్తాన్ని తూకం వేస్తున్నారు. ఈ సమయంలో బీమా కంపెనీ ప్రతినిధి డిజిటల్ కాటాను ఉపయోగిస్తున్నారు. మొలకలొచ్చిన, చెడిపోయిన గింజలను తొలగించకుండానే కాటా వేసేస్తున్నారు.

సగటు 13 కిలోలకు తక్కువగా ఉన్న గ్రామాలకే

గత సగటు దిగుబడుల ఆధారంగా ఇదే విస్తీర్ణంలో జిల్లాలో 12 నుంచి 14 కిలోలకు తక్కువగా ధాన్యం దిగుబడులు ఉన్న గ్రామాలకే బీమా వర్తిస్తుంది. తడిసి మొలకలొచ్చిన, చెడిపోయిన ధాన్యం గింజలను తొలగించి మిగిలిన ధాన్యం తూకం వేస్తే సగటు దిగుబడులకన్నా తక్కువుగా ఉంటాయి. అయితే మార్గదర్శకాలు ఆ విధంగా లేవనే కారణంతో కంపెనీ ప్రతినిధులు దీనికి అంగీకరించడం లేదు. దీంతో అనేక గ్రామాల్లో రోజుల తరబడి నీళ్లల్లో నానిన వరి పంట సైతం ప్రభుత్వం నిర్ధేశించిన విస్తీర్ణంలో 16 నుంచి 18 కిలోల మధ్య దిగుబడులు వస్తున్నాయి. దీన్ని ఆసరా చేసుకుని కొన్ని గ్రామాల్లో ఎకరాకు 31 బస్తాలకు పైగా (75 కిలోల బస్తాలు) దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులందరికీ బీమా అందడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



పత్రాలు అందజేస్తున్న సామినేని

భూహక్కు పత్రాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నందిగామ మండ లంలోని రుద్రవరానికి చెందిన 42 మందికి జగనన్న దళిత సంపూర్ణ భూ హక్కు పత్రాలను శాసన సభ్యులు సామినేని ఉదయభాను అంద జేశారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఉదయభాను మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేకమందికి పొలాలను ఇప్పించారని, ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ పొలాలపై రుణాలను రద్దు చేస్తూ లబ్ధిదారులకు సంపూర్ణ హక్కు కలిగించారని తెలిపారు. దీనిద్వారా ఆ భూమిపై పూర్తి హక్కు ఉంటుందని, అమ్ముకోవడానికైనా, బ్యాంకు రుణాలు తీసుకోవడానికైనా వారికి సులభతరం అవుతుందని చెప్పారు.

త్వరలో టిడ్కో ఇళ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని టిడ్కో ఇళ్లను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. గురువారం పట్టణంలోని టిడ్కో ఇళ్లలో జరుగుతున్న డ్రైనేజి, ఫ్లోరింగ్, వాటర్ సప్లయ్ లైన్, విద్యుత్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎంఎల్ఎ ఉదయభాను జగ్గయ్యపేట ప్రజలకు టిడ్కో ఇళ్లిచ్చేందుకు కృషి చేస్తున్నారని, టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అన్ని సమకూర్చి అతి త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్ పర్సన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ మనోహర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి గిఫ్ట్ స్కీమ్‌లో బహుమతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఏపీఎస్ఆర్టీసీ జగ్గయ్య పేట డిపో పరిధిలోని వైరా, పెనుగంచిప్రోలు – విజయవాడ రూట్ గిఫ్ట్ స్కీమ్‌లో భాగంగా గురువారం బహుమతుల పంపిణీ డిపో మేనేజర్ ఎం.రఘురామ్ జగ్గయ్య పేట బస్‌స్టేషన్‌లో ప్రయాణీకులు, విద్యార్థుల సమక్షంలో గురువారం డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్వైజర్లు, ట్రాఫిక్ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. డ్రాలో వైరా రూట్‌లో ప్రథమ బహుమతి జి.సత్యవతి, జగ్గయ్యపేట, ద్వితీయ బహుమతి కె.రవి, జగ్గయ్యపేట వాస్తవ్యులకు దక్కింది. పెనుగంచిప్రోలు రూట్‌లో ప్రథమ బహుమతి పెనుగంచిప్రోలుకు చెందిన డి.ఆంజనేయులు, ద్వితీయ బహుమతి విజయవాడకు చెందిన బి.సాంబశివరావుకు దక్కింది. బహుమతుల పంపిణీ సోమవారం అందజేయనున్నట్లు డిపో మేనేజర్ ఎం రఘురాం తెలిపారు.

ఊర చెరువులోకి చేప పిల్లలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చెరువుల్లో చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్యకారులకు ఆర్థిక భరోసా ఉంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని స్థానిక చెరువు బజార్‌లో ఎపిఎల్ఎల్ఐపి ద్వారా మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఊర చెరువులో మత్స్యశాఖ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు ఉదయభాను చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతి చెరువులో చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్యకారులకు ఆర్థిక తోడ్పాటు ఉంటుందన్నారు. వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నట్లు గుర్తుచేశారు. జగ్గయ్యపేట ఊర చెరువులో 1.18 లక్షల చేప పిల్లలను వదిలినట్లు ఉదయభాను తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెరువులోకి చేపలు వదులుతున్న సామినేని ఉదయభాను

మోకాళ్లపై నిలబడి నిరసన


మూడోరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె నినాదాలతో హోరెత్తిన ధర్నా చౌక్

ప్రజాశక్తి - విజయవాడ : న్యాయమైన అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించకుంటే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మహిళలు 'రిటన్‌గిఫ్ట్' ఇవ్వాల్సి వస్తుందని పలు సంఘాల నేతలు హెచ్చరించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరింది.

అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఉద్యోగ, ఉపాధ్యాయ, సిఐటియు, ఇతర సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సమ్మెకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీలు చేసిన నినాదాలు హోరెత్తాయి. కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మీ అధ్యక్షత వహించారు. సమ్మెనుద్దేశించి ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రూ.26 వేలు వేతనంతో పాటు గ్రాట్యూటీ, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ మూడు రోజుల నుంచి అంగన్‌వాడీ వర్కర్స్ ఆందోళన చేస్తుంటే సంబంధిత యూనియన్ నేతలను చర్చలకు పిలిచి, పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించకుండా, అంగన్‌వాడీ సెంటర్లను వాలంటీర్లతో పని చేయించాలని ప్రభుత్వం యోచిస్తుండటం దారుణమన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకున్న తాళాలను ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు పగలకొడ్తున్నారని, ఇటువంటి చర్యలు మనుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తోందని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, ఎఎస్ఎస్ ప్రసాద్, ఎన్‌జిఒ సంఘం పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికి ఉద్యోగ సంఘాలు అండగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీదేవి, ఐద్వా నాయకులు, మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, ఎంవి సుధాకర్, యూనియన్ కోశాధికారి జయనీ రత్నకుమారి,నాయకులు పాల్గొన్నారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న ధర్నా కార్యక్రమం గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మూడో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు కళ్ళకు గంతలు కట్టుకొని, ఆటపాటలతో తమ నిరసనను తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పివి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి లు సిహెచ్ సుధాకర్, కే బాలకష్ణ, ఎం మహేష్, సిపిఎం మైలవరం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెకు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రవి చంద్ర గురువారం సంపూర్ణ మద్దతు తెలిపారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 3వ రోజు గురువారం మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగవాడీల సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా జాప్యం చేస్తున్నాయని, వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అములు చేయాలని, ఇతర సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వానికి, అధికారులకు,అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని ఈ నేపథ్యంలోనే నిర్వహిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. **వీరులపాడు :** జుజ్జూరు మండల కేంద్రంలో అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం రెండు రోజుల నుంచి వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టారు. **నందిగామ :** మండలంలో మూడో రోజు కొనసాగిన సమ్మెలో అంగన్‌వాడీలు మోకాళ్లపై నిలబడి ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్, తదితరులు మద్దతుగా నిలిచారు.



విజయవాడలో...



మైలవరంలో



నందిగామలో...



తిరువూరులో...



వీరులపాడులో...



జగ్గయ్యపేటలో...-

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన అధికారులు

ఇబ్రహీంపట్నం: ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గురువారం ఐసిడిఎస్ అధికారులు కొండపల్లి మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షణలో ఇబ్రహీంపట్నంలో ఎమ్ పిడిఓ ఆధ్వర్యంలో కొండపల్లిలోని 6 సెంటర్ లు, దొనబండలో 3సెంటర్ లు, దాములూరు 2 సెంటర్ లు తాళాలు పగుల గొట్టి కొత్త తాళాలు వేశారు. ఈ విషయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ రమాదేవి తెలిపారు. కలెక్టర్ వద్ద నుండి వచ్చిన ఆదేశాల మేరకు సెంటర్లు తెరిచినట్లు తెలియజేశారు. సమస్య పరిష్కారం చేయకుండా వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ స్కూల్ తాళాలు పగుల కొట్టడం, బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గం అని సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. **పెనుగంచిప్రోలు :** అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలు గొట్టి సచివాలయం సిబ్బందితో వాలంటీర్లతో కేంద్రాన్ని తెరిచారు. అంగన్వాడీ సెంటర్ 6లో తాళాలు పగలికొట్టి అంగవాడి సెంటర్ తెరిచారు. మండల తహసీల్దార్. కె.లక్మి కల్యాణి వైద్య అధి కారి, ఇందిరా, మండల రెవెన్యూ అధికారులు, పంచా యతీ సెక్రెటరీ జి శ్యామ్ కుమార్.గ్రామ రెవెన్యూ అధికారులు, మహిళ పోలీసులు, ఐసీడీసీ సూపర్ వైజరు, పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలంలోని అంగన్ వాడి కేంద్రాల్లో టీచర్స్ ఆయాలు సమ్మె నిర్వహిస్తున్నారని మండలంలోని అంగన్వాడీ కేంద్రాలన్నింటిని సచివాలయ సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ సుధాకర్, సచివాలయ సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీ పాల్గొని అంగన్వాడి కేంద్రాలలోని టీచర్స్ యొక్క రిజిస్టర్లను, స్టాక్ ను స్వాధీన పరుసుకున్నారు.



ఇబ్రహీంపట్నం మండలంలోని అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్న దృశ్యం

కొండపల్లిలో కోతుల బెడద

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో కోతుల సంఖ్య నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో రోజు ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రజలు ఆసుపత్రి పాలు అవుతున్నారు. ఇలాంటి ఘటన ఒకటి కొండపల్లి మున్సిపాలిటీలోని ఇబ్రహీంపట్నం 24వ డివిజన్ లో గల కోనాడ రత్నం అనే మహిళ ఇంటిలోనే కోతులు ఎగబడడంతో వారి నివాసంలో కింద పడింది. దీంతో ఆమె కాలికి ఫ్రాక్చర్ అయింది. బాధితురాలు శ్రేయస్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. కాలికి ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి రావడంతో స్థానికులు మున్సిపాలిటీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య మీద ఎటువంటి చర్య కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ తీసుకోలేదు అంటున్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో కరెంట్ షాక్‌తో ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు కథనం మేరకు గండేపల్లికి చెందిన పాలపర్తి వెంకటేశ్వరరావు (42) వ్యవసాయంతో పాటు రెండు పశువులను మేపుకుంటూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. గురువారం పొలం వెళ్ళి సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి చేరాడు. ఇంటికి వచ్చి కాళ్ళు కడుక్కనేందుకు ఇంటి ఆవరణలో గల కరెంటు మోటార్ వద్ద కాళ్ళు కడుక్కుంటుండగా, కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కుటుంబీకులు వెంటనే నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.



మృతుడు వెంకటేశ్వరరావు

వాటర్ పంపు హౌస్ పరిశీలన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్ డబ్ల్యూఎస్ వాటర్ పంపు హౌస్‌ను కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు గురువారం పరిశీలించారు. వారం రోజులుగా కొండపల్లి ప్రాంతానికి మంచినీటి సరఫరా మోటార్లు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సరఫరా ఆటంకం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు దష్టికి తీసుకెళ్లారు. వారి సూచనల మేరకు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వీలైనంత త్వరగా మోటార్లను రిపేరు చేసి తాగునీటి సరఫరా సజావుగా సాగేటట్టు చూడాలని సూచించారు.

ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి
- కలక్టరేట్ ధర్నా చౌక్‌లో 36 గంటల ధర్నా ప్రారంభం



వంటావార్పు అనంతరం నిద్రిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు కష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద గురువారం 36 గంటల పాటు నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లు ఏమిటి ఇప్పుడు చేస్తున్నది ఏమిటో చెప్పాలన్నారు. కుటుంబాలను వదిలి సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ పెద్దలు మొదలు గ్రామస్థాయి నాయకుడు వరకు బెదిరించడం ఎంతవరకు సబబు చెప్పాలన్నారు. కనీస వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని న్యాయ స్థానాలు చెప్పినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ద్వజమెత్తారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 36 గంటల నిరసన ధర్నా లోపు కార్యకర్తల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని లేదంటే ముఖ్య మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు గుర్రం కుమారి, ప్రధాన కార్యదర్శి పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కారిచాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. అనంతరం సాయంత్రం ధర్నా చౌక్ లో వంట వార్పు చేసి అక్కడే నిద్రించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే స్వరూప రాణి, సరోజిని, చందన, లక్ష్మితో పాటు వందాలది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు సంఘాలు సంఘీ భావం తెలిపాయి.

ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కొరకు చేపట్టిన ధర్నా కు పలు సంఘాల నాయకులు మద్దతు ప్రకటించాయి. వీరిలో ఐ సి ఇ యు డివిజన్ కార్యదర్శి జి కిషోర్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు,రైతు సంఘం జిల్లా నాయకులు సి హెచ్.శ్రీ హరి,జన సేన నాయకులు బండి.రామ కష్ణ ,లు సంఘిబావం తెలిపిన వారిలో ఉన్నారు.

నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : తడిసి రంగు మారిన ధాన్యంను నిబంధనలు సడరించి కొనుగోలు చేయాలని లేకుంటే రైతులతో ఆందోళన చేస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం గన్నవరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల వరి, వేరుశనగ, కూరగాయ పంటలు దెబ్బతిని ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం బాధాకరం అన్నారు. తుఫాన్ ఆగి వారం పైగా అవుతున్నా ధాన్యం కొనుగోలు ఇంకా మందకొడిగానే ఉందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన గోనె సంచులు అందించడంలో ఆర్‌బికే సెంటర్లలోని సిబ్బంది విఫలమయ్యారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కొంటామని ప్రభుత్వం చెబుతుండగా అధికారులు మాత్రం నిబంధనల పేరుతో ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. తేమ శాతం పేరుతో మిల్లర్లు రేటులో కోతలు పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎకరానికి రూ.30 నుంచి 40వేల వరకు రైతాంగం పెట్టుబడి పెట్టిందని, తుఫాను పంటలు దెబ్బతిన్న పంటలకు వరికి ఎకరానికి రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీమన్నారాయణ, నల్లూరి ధర్మారావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కైలే ఏసుదాసు పాల్గొన్నారు.

మూడో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వేతన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం మచిలీపట్నం పోస్టాఫీసు పరిధిలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్లు నిరవధిక సమ్మెకు దిగారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మచిలీపట్నం పోస్టాఫీసు లో పనిచేస్తున్న గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మె పాటించారు. జిడిఎస్ సంఘ నాయకులు మాట్లాడుతూ 7వ వేతన కమిటీలో అమలు కాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హెూదాను ఇవ్వాలని, 8 గంటలు పని విధానం అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్సు రూ.5 లక్షలు పెంచాలని తదితర డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. జి డి ఎస్ సంఘం నాయకులు ఎస్ శ్రీవరరావు, కె అమలేశ్వరరావు, టీఎన్ఆర్ ప్రకాష్, బి. రామకష్ణ, ఎం వెంకటే శ్వరరావు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన పున్నారావు కుటుంబానికి జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ బందరు మండలం పొతేపల్లి పంచాయతీ పరిధిలో నివాసముంటున్న బొర్ర పున్నరావు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారని తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి జన సైనికుల సహకారంతో పదివేల రూపాయలు మతుని భార్యకు అందజేశామని అన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, బండిశివ, పవన్, వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంథన పొదుపుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. డిసెంబర్ నెల 14 నుండి 20 వరకు కష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించ నున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంధన పొదుపు ఆవశ్యకతపై, ప్రజలను చైతన్య పరచేందుకు నిర్వహించిన ర్యాలీకు జెండా ఊపి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్ మాట్లాడుతూ విద్యుత్ ప్రాధాన్యతను అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని తెలిపారు. ఇళ్లళ్లో, కార్యాలయాల్లో అనవసర విద్యుత్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఏదైనా నియంత్రణ లేకపోతే... భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు, పలువురు వినియోగ దారులు 'పొదుపు చేయాలంటూ ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎలక్ట్రికల్ ఈఈ మన్నెం భాస్కరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-**



మచిలీపట్నంలో ర్యాలీ ప్రారంభిస్తున్న జెసి

ఉయ్యూరు : ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులు పొదుపుగా వాడుకోవడం అందిరి బాధ్యతగా గుర్తెరిగి ముందు తరాలకు ఉపయోగ పడాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మా యిల్ అన్నారు. జాతీయ ఇందన పొదుపు దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్, విజయసాయి స్కూల్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో ఇందన పొదుపు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఇందనం వధా చేయకుండా ప్రతి వ్యక్తి స్వీయ నియంత్రణ పాటించాలని ప్లకార్డులతో నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.. క్లబ్ ట్రెజరర్ వూర కిషోర్, నెల్లి రాంబాబు, దినవహి ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ ఎస్ వేణు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బెడ్ బహూకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం వెలువోలు గ్రామానికి చెందిన కీర్తిశేషులు కామ్రేడ్ కోగంటి రాఘవయ్య వసుమతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రామ మోహన్‌రావు, జగన్ మోహన్ రావు, విజయమోహన్ మనువడు కోగంటి రాము 20 వేల రూపాయలు విలువచేసే హాస్పిటల్ బెడ్‌ను స్థానిక నిమ్మల తోటలోని సీయోను వృద్ధాశ్రమానికి గురువారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా పాస్టర్ మునిపల్లి నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.

మినుము విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : తుఫాన్ ప్రభావంతో పొలాలు నీటమునిగి నష్టపోయిన రైతులకు మినుము విత్తనాలు ఎకరాకు 8 కేజీల చొప్పున గురువారం పంపిణీచేశారు. పంటలు నష్టపోయిన పొలా లను ఎమ్మెల్యే కేపీ సారథి పరిశీలించారు. రైతులతో మాట్లాడి ప్రభుత్వం అన్నివిధాఖువ ఆదుకుం టుందన్నారు. ఈరకం విత్తనాలతో డిసెంబరు చివరి వరకు కూడా పంటవేసుకోవచ్చుని, ఈకాలంలో వచ్చే తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉంటుందని అధికా రులు పేర్కొన్నారు. ఎంపీపీ చీలికల్పన, సర్పంచ్ పొనుగుమాటి సుబ్రమణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : క్రిస్మస్ వెలుగులు నింపాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ - పురిటిగడ్డ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని సీఎస్ఐ చర్చిలో నిరుపేద మహిళలు, వద్దులు 54 మందికి ఐవీఎం స్వచ్ఛంద సేవా సంస్థ - పురిటిగడ్డ ఆధ్వర్యంలో డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయం రూ.30 వేలు వ్యయంతో నూతన వస్త్రాలు బహుకరించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

బడ్డీకొట్టు అందజేత



బడ్డీకొట్టు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్‌ల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిసు న్నామని మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపురంలో జుజ్జువరపు వెంకటరత్నంకు ఆర్థిక చేయూతగా ఎమ్మెల్యే బడ్డి కొట్టును అందజేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ నాయకులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారా మయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు వీరంకి చిరంజీవి, అబ్రహం, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సమైక్య భవన నిర్మాణం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-పెడన : ఏళ్ల తరబడి సమైక్య కార్యాలయాల కోసం ఎదురుచూపులు చూస్తున్న డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం వారికి మొండి చెయ్యి చూపిస్తోంది. అది ఎక్కడో కాదు జిల్లా కేంద్రానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న నియోజకవర్గం లోని మున్సిపాలిటీ, రూరల్ మండల సమైక్య సంఘాల్లో కార్యాలయాలే ఇందుకు నిదర్శనం. వివరాల్లోకెళితే మున్సిపల్ పరిధిలో 710 డ్వాక్రా సమైక్య సంఘాలు ఉన్నాయి. వాటిలో 7150 మంది మహిళలు పలువురు రకాల గ్రూపులకు ఏర్పడి ఏర్పడ్డారు. దీంతోపాటు రూరల్ ప్రాంతంలోని 936 గ్రూపులకు 9600 మంది కూడా ఉన్నారు. అయితే వీరందరికీ సమావేశాలు కానీ ప్రభుత్వం కల్పించే పలు రకాల పథకాల మీద అవగాహన కార్యక్రమాలు గాని చేపట్టాలంటే నేటికీ కార్యాలయం లేక అక్కడక్కడ కూటములకు ఏర్పడి వారి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. పలు సందర్భాలలో మహిళలు, సమైక్య సంఘ అధ్యక్షులు కింది స్థాయి అధికారులను నాయకులు కూడా ప్రశ్నించిన ఫలితం లేకుండా పోతుందని సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు.

హాస్టల్ లే దిక్కు : పట్టణ శివారులో ఉన్న తొమ్మిదవ వార్డ్‌లోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఈ మహిళలు కార్యాలయాలకు నిలయం అయ్యాయి. అది కూడా శిథిల వ్యవస్థ చేరడంతో అటు ఉద్యోగులు సమైక్య సంఘాల మహిళలు బిక్కు బిక్కుమంటూ కాలాన్ని వెళ్ళ దిస్తున్నారు. మరోవైపు హాస్టల్ ప్రాంగణంలోని చెట్లు తోపాటు పాము పుట్టలు కూడా ఉండడంతో అప్పుడప్పుడు పాములు సంచరించడంతో మహిళల బెంబేలెత్తిపోతున్నామని వాపోతున్నారు. మరోవైపు మున్సిపల్ పరిధిలో ఉన్న డ్వాక్రా సంఘాలకు సమావేశాలు ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని ఆశ్రయించాల్సి వస్తుంది. అయితే పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో సమావేశాలకు రావాలంటే మహిళలు



బిసి హాస్టల్ భవనం ప్రాంగణంలో పాము పుట్టలు

రవాణాకు చార్జీల నిమిత్తం ఇబ్బందులు గురవుతున్నారు.

స్థలం, నిధులు కేటాయించమని అడిగాం

మండల సమైక్య సంఘ అసిస్టెంట్ మేనేజర్ శ్రీదేవి

సమైక్య భవన నిర్మాణానికి స్థలం, నిధులను కేటాయించాలని మండలంలోని పలువురు సర్పంచ్, ఎంపీటీసీ లతో చర్చించి గత నాలుగు రోజుల క్రితం జరిగిన మండల సర్వసభ సంఘం సమావేశంలో అడిగాం. ప్రభుత్వం స్థలం కేటాయించి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఎదురుచూస్తున్నాం.

ఈవీఎం ఓటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ సూచించారు.గురువారం ఆమె స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవచ్చో అనే అంశంపై యువతి యువకులకు అవగాహన కోసం జేసీ చాంబర్ ఎదుట ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా పలువురు విద్యార్థులకు వివరించారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

ఆశా వర్కర్స్ యూనియన్ 36 గంటల మహాధర్నాలో నేతలు

- ధర్నా వద్దే వంటా-వార్పు, నిద్ర

ప్రజాశక్తి - విజయవాడ : మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమైనా ఇంటి దారి పట్టక తప్పదని, అటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వానికి రాకుండా ఉండాలంటే తక్షణమే ఆశా, అంగన్‌వాడీ యూనియన్ల నేతలతో చర్చలు జరిపి, న్యాయమైన వారి డిమాండ్స్‌ను పరిష్కరించాలని వామపక్ష పార్టీల నేతలు, పలు సంఘాల నేతలు పేర్కొన్నారు. ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక ధర్నా చౌక్‌లో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 36 గంటల మహా ధర్నా, వంటా- వార్పు మొదటి రోజు గురువారం విజయవంతం అయింది. రాత్రికి వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరుతూ విజయవాడ సిటీతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వందలాది మంది ఆశాలు చేసిన నినాదాలు మారుమోగాయి. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి జ్యోతి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ...సంఘటితంగా పోరాడి న్యాయమైన డిమాండ్స్‌ను ఆశా వర్కర్లు సాధించుకోవాలని కోరారు. మాజీ మంత్రి, కిసాన్‌మోర్చా సంయుక్త కార్యదర్శి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వివిధ రూపాల్లో ఎంతో సేవ చేస్తూ , సమాజాన్ని నడిపిస్తున్న ఆశా, అంగన్‌వాడీ, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత కార్మికుల సమస్యలు కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలకు ఏ మాత్రం పట్టలేదని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ... సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను గతంలో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను, న్యాయమైన సమస్యలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆశాలు చేస్తున్న ఆందోళనలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. సిపిఐ (ఎంఎల్) నాయకులు డి.హరనాథ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ ఆశా, అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాలకు రైతు సంఘం అండగా నిలుస్తుందన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ న్యాయమైన పోరాటమని, దీనికి తమ సంఘం అండగా నిలుస్తుందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వంటా వార్పులో భాగంగా రాత్రి భోజనం చేస్తున్న ఆశాలు

ఆండ్రమాల్యాద్రి మాట్లాడుతూ..పోరాడి ఆశా వర్కర్లు తమ డిమాండ్స్‌ను పరిష్కరించుకోవాలని, అందుకు తమ సంఘం సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. పశ్చిమ కృష్ణ ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ...ఆశా వర్కర్లు ఒంటరి వారు కాదని, వారు చేస్తున్న పోరాటానికి ఉద్యోగ సంఘాలన్నీ అండగా నిలుస్తాయని అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ...ఆశా వర్కర్స్ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీదేవి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్, ఐద్వా నాయకులు, మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్, పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ, నాయకులు ఎంఎన్ పాత్రుడు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత

హామీలన్నీ నెరవేరుస్తున్నాం

ప్రజాశక్తి - మైలవరం : ఇచ్చిన హామీలను గత ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని కానీ సిఎం జగన్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతున్నారని స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని చంద్రాల గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.21.8 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, మరో 20 లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రాల గ్రామంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వ హయాంలో 41 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సచివాలయాల ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, ఎఎంసి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, గర్నెపూడి వెంకట్రావు, స్థానిక ప్రజాప్రతినిధులు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి వెండి వీణ విరాళం



వెండి వీణను అందజేస్తున్న దాత కుటుంబం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాల యానికి తిమ్మాయ పాలెం, అద్దంకి మండలం, బాపట్ల (జిల్లా)కు చెందిన టి.వెంకటేశ్వర రావు మరియు కుటుంబసభ్యులు 693 గ్రాములు బరువు గల వెండి వీణను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని గురువారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. చెన్నైకి చెందిన దాత కొనంగి చంద్ర వేణుగోపాలరావు, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 10.2 గ్రాములు బరువు గల డైమండ్స్‌తో పొదిగిన బంగారు నత్తును ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా కార్యనిర్వాహణాధికారి వారు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

సిపిఐ దాసిన మృతి



ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని సిపిఐ 51 డివిజన్ కార్యదర్శి దాసిన నారాయణరావు (61) గురువారం ఆకస్మిక మృతిచెందారు. సమాచారం అందుకున్న సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, స్థానిక పార్టీ నాయకులు సింగరాజు సాంబశివరారావు తదితరులు కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్‌లో గల ఆయన నివాసానికి చేరుకుని నారాయణరావు భౌతికాయం పై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు అంతిమయాత్ర నిర్వహించారు.

నాగబాబును కలిసిన పోతిన మహేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఎసి సభ్యులు కొణిదల నాగబాబును జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ గురువారం కలిశారు. అనంతరం ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మరియు రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నాగబాబును సత్కరించిన మహేష్ తదితరులు

పోరాట యోధుడు మాకినేని

-సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు



మాకినేనికి నివాళులర్పిస్తున్న బోయి సత్యబాబు, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ పోరాట యోధుడు మాకినేని బసవ పున్నయ్య అని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. సిపిఎం అఖిలభారత ఉద్యమ నాయకులు కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య 31వ వర్ధంతి బిటిఆర్ భవన్లో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాకినేని బసవ పున్నయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కుందనాల శేషమణి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పశ్చిమ కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులుగా పార్లమెంట్లో రాజ్యసభ సభ్యులుగా అఖిలభారత రైతు సంఘం నాయకులుగా దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు కేశవరావు, కె. సూరిబాబు, ఎస్. సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిడిఎస్ ఉద్యోగుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - గంపలగూడెం : తపాలా శాఖలో విధులు నిర్వహిస్తున్న (జిడిఎస్) ఉద్యోగులు గ్రామీణ డాక్ సేవకులు గత మూడు రోజులుగా వేతనాల పెంపు తదితర సమస్యలపై నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గురువారం స్థానిక తపాల శాఖ నుండి తోటమూల విగ్రహాల సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ధరలు చుక్కలు అంటుతున్న నేపథ్యంలో తమకు ఇస్తున్న వేతనాలు పది రోజులకు కూడా సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. **తిరువూరు :** తమ డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మెలో భాగంగా తిరువూరు సబ్ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు మూడో రోజు గురువారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్ ఉద్యోగులు వి.కు మారి, లక్ష్మణరావు పాల్గొన్నారు.



జెండా ఊపి రథాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఓ రామారావు

ధర్మ ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడి ఆధ్వర్యంలో శ్రీ శోభకత్ నామ సంవత్సర భవానీ దీక్షలు - 2023 మరియు హిందూ ధర్మప్రచారం నిమిత్తం శ్రీ అమ్మవారి ధర్మప్రచార రథం ఈనెల 15వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ప్రచార థరం ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ (పది రోజులు) పాటు వివిధ గ్రామాలలో గ్రామోత్సవం నిర్వహించుటకు గాను వైదిక కమిటీ వారి ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావు అమ్మవార్లకు పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని గురువారం ప్రారంభించారు. 15వ తేదీన కోరుకొండ, గోకవరం , అడ్డతీగల (ఏజెన్సీ ప్రాంతాలు), 16న పాపంపేట, జె. అన్నవరం మీదుగా 24న గొల్లపల్లి, గజపతినగరం, విజయనగరంలలో ధర్మ ప్రచార రథం పర్యటిస్తుందన్నారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

నేత మాజీ మంత్రి దేవినేని ఉమా



తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న దేవినేని ఉమా

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: మద్దతు ధరకు ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఈల ప్రోలు గ్రామంలో మాజీ మంత్రి దేవినేని ఉమా నిరసనకు దిగారు. ధాన్యం తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన వాటిని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయా లంటూ రైతులు, తెలుగుదేశం శ్రేణులతో కలిసి మునిగిపోయిన పంట పొలాల వద్ద ఆందోళన చేపట్టారు. అధికార పార్టీ నేతలు, దళారులు కలిసి రైతు కష్టాన్ని దోచుకుంటున్నారని దేవినేని ఉమా ఆరోపించారు. **మైలవరం :** తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. జి.కొండూరు మండలం కౌలూరులో తుపానుకు దెబ్బతిన్న పొలాలను గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకతి విపత్తుల వల్ల కొంత నష్టం జరిగితే సిఎం జగన్ అసమర్థత, నిర్లక్ష్యం వల్లే భారీ నష్టం జరిగిందన్నారు.

పెన్షన్లు పెంచాలని సమాఖ్య ధర్నా

ప్రజాశక్తి - భవానీపురం : వద్ధాప్య, వితంతు పెన్షన్లు రూ.6 వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.7 వేలకు పెంచాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ నగర కమిటీ అధ్వర్యంలో గురువారం పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆనంతరం సచివాలయ కార్యదర్శికి పింఛన్‌దారులతో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, డివిజన్ నాయకులు పడాల తవుడమ్మ, జ్యోతి, సామ్రాజ్యం, అరుణ, పార్వతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఆలయం పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ :శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయంలోని పలు ప్రదేశాలను గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కనకదుర్గ నగర్‌లోని భక్తుల నడక మార్గం లోని పలు ప్రదేశాలను, టాయిలెట్లు, శానిటేషన్, తదితర ప్రాంతాలను తనిఖీ చేసి పరిశీలన చేశారు. తదుపరి భక్తులకు మెరుగైన సేవలు అందించుటకుగాను ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపల్ కమీషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు గురువారం ఏఈ బి.సాయి గణేష్ తో కలిసి కొండపల్లి ఎర్ర బ్రిడ్జి వద్దగల హిందూ శ్మశాన వాటిక, కొండపల్లి-అరుణ నగర్ నందు పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కొండపల్లి ఎర్ర బ్రిడ్జి వద్దగల హిందూ శ్మశాన వాటికలో జెసిబీతో జంగిల్ శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. కొండపల్లి-అరుణ నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8.00 లక్షలతో ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్య తీర్చడంలో భాగంగా పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ కమీషనర్, ఏ.ఇ. కౌన్సిలర్ శ్రీను , ముఖ్య నాయకులు వంగవీటి రాజేశ్వరరావు, కాంట్రాక్టర్ తోకల వీరయ్య వారితో కలసి పరిశీలించారు.

అంగన్వాడీల సమ్మెకు పలు పార్టీల సంఘీభావం



మచిలీపట్నంలో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరింది. పలుచోట్ల అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. అంగన్ వాడీల సమ్మెకు పలు పార్టీల నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం ఏమిటంటూ ఎపి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి ప్రశ్నించారు.ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్ వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారానికి మూడో రోజుకి చేరుకుంది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కార్యకర్తలు మోకాళ్ళ పై నిల్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు హామీలు అమలు చేయాలని శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కావాలని బెదిరింపులకు దిగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్ వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీల అమలులో మాట తప్పి మడం తిట్టాడన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.పోలి నాయుడు, కె వి పి ఎస్,జిల్లా నాయకులు సి హెచ్ రాజేష్, బెనర్జీ, వ్యకస జిల్లా నాయకులు పి పవన్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ శ్రీహరి, జనసేన మచిలీపట్నం నియోజక వర్గ ఇంఛార్జి బండి రామకష్ణ, నగర నాయకులు గడ్డం రాజు , సిపిఐ నాయకులు టీ తాతయ్య ఏఐటియు సి నాయకులు లింగం .ఫిలిప్, సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్ జయరావులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి... గన్నవరం** : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి గన్నవరం నియోజక వర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ చేశారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు మద్దతుతో ఉద్యమం చేస్తున్న అంగన్వాడీల శిబిరాన్ని గురువారం యార్లగడ్డ సందర్శించి మద్దతు తెలిపారు. తెలుగు మహిళా నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సిఐటియు జిల్లా నాయకులు కె. వెంకటేశ్వరరావు, మండల నాయకులు పిల్లి మహేష్, బెజవాడ తాతబ్బాయి శిబిరంలో ఉండి అంగన్వాడీల ఉద్యమానికి అండగా నిలబడ్డారు.

ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడాలని: బొడ్డు నాగేశ్వరరావు

అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. జగన్ మాటలు కోటలు దాటగా చేతలు గుమ్మం డాటడం లేదన్నారు. కనీస వేతనం 26,000 లేకుండా పేద కుటుంబం ఏ విధంగా బతుకుతుందో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. అసంఘటిత కార్మికుల సమస్యలు పెరిగిపోతున్నాయని, పరిష్కారం కోసం పోరాటమే మార్గం అన్నారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టీవీ లక్ష్మణస్వామి మాట్లాడుతూ.. అంగన్వాడీలకు పోరాటం కొత్త కాదన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని గద్దె దింపిన ఘనత మీదే అన్నారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం మెడలు ఉంచవలసిన బాధ్యత మహిళలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాతబ్బాయి, కే. వెంకటేశ్వరరావు, అంగన్వాడి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముందు అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్స్ మోకాళ్ళపై నిలుచుని ధర్నా చేశారు. తెలుగుదేశం పార్టీ పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్, పలువురు టిడిపి నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొని సంఘీభావంతెలిపారు. అలాగే యుటిఎఫ్ జిల్లా నాయకులు సౌకత్ మాస్టర్ , బంటుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ కూడా మద్దతు తెలిపారు. ఈ ధర్నాలో పెడన, కత్తివెన్ను, బంటుమిల్లి మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక అంబేద్కర్ సదన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి -మొవ్వ** : మొవ్వ ఐసిడిఎస్ పరిధిలో గురువారం మూడోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు మొవ్వ ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి తమ ఆందోళనను కొనసాగించారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, రాజారత్నం, కోశాధికారి సిహెచ్ గంగాభవానిల పర్యవేక్షణలో కొనసాగుతున్న సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ కరీముల్లా, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కాకి రాజశేఖర్, ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కొడాలి శ్రీనివాస్ తదితరులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్ వంటి వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు అన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె కంకిపాడలో మూడో రోజుకు చేరింది. ఈసందర్భంగా సందర్భంగా ఆర్. రఘు మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో అంగన్వాడీ కార్యకర్తలు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయడంలో వెనకబడి ఉన్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు మహిళ నాయకురాలు యర్రలగడ్డ సుచరిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు యు.త్రిమూర్తులు టి. నరేష్, బి రాజేష్ ఆంధ్ర బహుజన సమితి పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు పంతగాని రమేష్,మహిళా సంఘ జిల్లా కార్యదర్శి వి.జ్యోతి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. జోగిరాజు, యుటిఎఫ్ మండలకార్యదర్శి శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి జాను మోజేస్, కౌలు రైతుల సంఘం మండల నాయకులు జె రవి,పాల్గొని సమాఘీభావం తెలిపారు, ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ కంకిపాడు ప్రాజెక్టు కమిటీ నాయకులు లత, కనకరత్నం, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** గుడివాడలో సిఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు మద్దతు తెలిపారు. గుడ్లవల్లేరు సీపీఎం కార్యదర్శి బీవీ శ్రీనివాసరావు, ఐద్వా నాయకురాలు రజని, అంగన్‌వాడీ నాయకురాలు బేబి, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు, పోలా బత్తిన మోహన్ రావు పాల్గొని సంఘీభావం తెలిపారు.అలాగే మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, టిడిపి జనసేన పార్టీ నాయకులు కూడా సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు వచ్చి అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణిచివేసేలా వైసిపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహ రించడం వైసిపి నేత్రత పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టిడిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబుతో పాటు పలువురు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, గాదే సుశీల, ఏ నాగమణి, కే పాములమ్మ పాల్గొన్నారు




గుడివాడలో...



గన్నవరంలో సంఘీభావం తెలుపుతున్న యార్లగడ్డ వెంకట్రావు



మొవ్వలో రహదారిపై ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు



అవనిగడ్డలో...



బంటుమిల్లిలో..



కంకిపాడులో మాట్లాడుతున్న ఆర్.రఘు



గన్నవరంలో...

ఎస్‌పిఎల్ విద్యార్థికి బంగారు పతకం



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న కొక్కిలిగడ్డ అమర్నాథ్ కు జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ లభించి నట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు తెలిపారు. గురువారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9,10 తేదీలలో ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన 26వ జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో 56-60 కేజీల కేటగిరిలో 18 సంవత్సరాలు పైబడిన కలర్ బెల్ట్ విభాగంలో దేశం నలుమూలల నుండి 400 మంది పాల్గొనగా అమర్నాథ్ మొదటి స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు కోచ్ కే నాగరాజు కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

బాక్సింగ్‌లో సుప్రజకు సిల్వర్ మెడల్



సుప్రజరాణిని అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజయనగరం రాజీవ్ స్టేడియంలో ఈనెల 11నుండి 13 వరకు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు అండర్ 17 బాలికల విభాగంలో ఉ య్యూరు శ్రీ విశ్వశాంతి స్కూల్ 9వ తరగతి విద్యార్థిని మాదల సుప్రజ రాణి సిల్వర్ మెడల్ సాధిం చింది. ఈసందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుప్ర జను, కోచ్ సూరిని యాజమాన్యంతో పాటు పలువురు అభినందించారు.

9 అడుగుల పొట్లకాయ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిది ,లోని ఉల్లిపాలెం గ్రామం లో బడే బసవయ్య పెరట్లో కాసిన 9 అడుగుల పొట్ల కాయ పలువురిని ఆశ్చర్య పరుస్తుంది. సాధాంˇణంగా ఐదు అడుగుల నుంచి ఆరడుగుల వరకు పొట్లకాయ ఉంటేనే అదే పెద్ద పొట్లకాయగా భావిస్తాం. కానీ ఏకంగా 9 అడుగుల పొట్లకాయ బసవయ్య ఇంటి పెరట్లో కాయడంతో ఈ పొట్లకాయని పలువురు గ్రామ స్తులు ఆసక్తిగా చూసేందుకు వెళ్తున్నారు.



జిల్లాకు రూ.17.16 కోట్ల సాయం అవసరం

కేంద్ర బృందానికి వివరించిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు



ప్రజాశక్తి - విజయవాడ : వర్షాభావం దృష్ట్యా ఏర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎన్‌టిఆర్ జిల్లాకు రూ.17.16 కోట్ల ఆర్థిక సాయం అవసరమని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు...కేంద్ర బృందానికి వివరించారు. కరువు పరిస్థితులను పరిశీలించేందుకు గురువారం విజయవాడ వచ్చిన ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్‌కు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర బృందం వివంత హోటల్‌లో వర్షాభావంతో దెబ్బతిన్న పంటలపై జిల్లా సమాచార శాఖ ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించింది. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో టీం లీడర్ పంకజ్ యాదవ్...రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిపై పూర్తిస్థాయి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ వర్షాభావంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయానికి రూ.2.66 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు రూ.0.80 కోట్లు, డ్వామా పరిధిలో వివిధ పనులకు రూ.13.70 కోట్లు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కువ శాతం ప్రజలు వర్షాధారంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాధారణ వర్షపాతం కన్నా మైనస్ 16.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. భూగర్భ జలాలు-24 మీటర్ల లోతుకు పడిపోయాయన్నారు. వర్షాలు లేక ఆయా మండలాల్లో వరి, ప్రత్తి, పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. వరికి సంబంధించి 1564.59 హెక్టార్లలో 2,611 మంది రైతులు, పత్తి పంటకు సంబంధించి 2.43 హెక్టార్లలో ఐదుగురు రైతులు నష్టపోయినట్లు వివరించారు. పలు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

ఈసమావేశంలో కేంద్ర బృందం సభ్యులు అనురాగ్ దీక్షిత్, కె.పొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్ కుమార్ శంక్లతోపాటు జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నాగమణేమ్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.సునీత, జిల్లా వ్యవసాయ అధికారులు ఎం.స్వప్న, వి.ఉర్మిళ, కె.రఘురాం, నోడల్ ఆఫీసర్ టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగంపై మార్పు తీసుకొద్దాం

జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : విచక్షణారహితంగా విద్యుత్తు వృదా చేయడం ద్వారా భవిషత్ అంధకారం అవుతుందని, విద్యుత్ పొదుపుపై ప్రజలలో అవగాహన తీసుకువచ్చి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విద్యుత్తు పొదుపు చేయడం ద్వారా భవిషత్ తరాలకు భరోసా కల్పించాల్సిన భాధ్యత అందరిపైన ఉందన్నారు. ఏపిసిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మా జనార్ధనరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా 25 సంవత్సరాల పై బడిన ట్రాన్స్ ఫార్మర్స్, ఫీడర్స్, రెగ్యులేటర్లు, విద్యుత్ లైన్లను 4వేల కోట్ల రూపాయల ఖర్చుతో మార్చే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనంతరం ఇంధన పొదుపుపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు.

విద్యార్థులతో ర్యాలీ

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థిని విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఈ విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని గురువారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు తన కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఇంధిరాగాంధీ స్టేడియం వరకూ సాగింది. ఇంధన పొదుపు సామాజిక భాధ్యతగా స్వీకరిస్తానని..ఇంధన పొదుపు ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు సమస్యలను లేకుండా చేయడంలో తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డిల్లీరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

విద్యుత్ వాహనాలను వినియోగిద్దాం : కలెక్టర్

భవిష్యత్ విద్యుత్ వాహనాలదేనని, ప్రజలను విద్యుత్ వాహనాల వినియోగంపై చైతన్యవంతులు చేసి పర్యావరణ పరిరక్షణకు పతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. విద్యుత్ వాహనాన్ని ఆయన స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, ఏవి ఇఆర్సి ఎడ్వయిజరీ కమిటీ మెంబర్ లక్ష్మిభీమేష్, ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. మురళి కష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.వి సుధాకర్, జి . బి శ్రీనివాసరావు, డిప్యూటి ఇఇ యు. శ్రీనివాస్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.23,176 కోట్ల ఖర్చు చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి షేక్ అంజాద్ బాషా అన్నారు. జగ్గయ్యపేట శాంతినగర్ సమీపంలో రూ.75 లక్షలతో నిర్మించునున్న షాదీఖానాకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభానుతో కలిపి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొట్టమొదటి క్యాబినెట్‌లో తనను ఉప ముఖ్యమంత్రిగా చేశారని, ఈ రాష్ట్ర చరిత్రలోనే మైనారిటీలకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, 12 మంది చైర్మన్‌లను, వందలాది మంది డైరెక్టర్లను చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రూ.6 కోట్ల విలువగల 30 సెంట్ల స్థలాన్ని ముస్లిములకు షాదీ ఖానా నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో అభివృద్ధి తన హయాంలోనే జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రూ.14 కోట్లతో జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వరకు నాలుగు రోడ్ల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వ ఆసుపత్రిలో గత ప్రభుత్వంలో ముగ్గురు డాక్టర్ల నుండి నేడు 9 మంది డాక్టర్లకు పెంచి హాస్పిటల్ ను మూడు కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో మరింత అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అజ్ కమిటీ చైర్మన్ గౌసుల ఆజాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ హఫిజున్నిసా, కష్ణాజిల్లా వక్స్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దిన్, షాదీ ఖానా చైర్మన్ ఎక్బైడ్ బాషా, జగ్గయ్యపేట మసీద్ చైర్మన్ షేక్ జలీల్, షేక్ జుబేర్, మొహిద్దిన్, 31 వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, మాజీ కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, దుర్గగుడి పాలకమండలి డైరెక్టర్ నంబూరి రవి తదితరులు పాల్గొన్నారు.



17న సెమీ క్రిస్మస్ వేడుకలకు సిఎం రాక

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో ఈనెల 17వ తేదీన నిర్వహించే సెమి క్రిస్మస్ వేడులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ వేడుకల నిర్వహణపై గురువారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మైనార్టీస్ కమీషన్, ఏపి క్రిస్టియన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పోరేషన్, ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ తదితర సంస్థల మత పెద్దలు,చర్చ్ ఫాదర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన్, శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయరు రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజ రెడ్డి, బెల్లం దుర్గ, డిఆర్వో ఎస్. నాగేశ్వరరావు, తూర్పునియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్, ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి. గౌతమ్ రెడ్డి , రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమీషన్ చైర్మన్ శామ్యూల్ జోనాథన్, జిల్లా మైనార్టీ అధికారి షంషున్నిసా బేగం ఉన్నారు.

చదువులో ఆటలను అంతర్భాగం చేసుకోవాలి

సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో పోటీతత్వమే కాకుండా ఆరోగ్యానికి, మానసికోల్లాసానికి ఆటలు పనికొస్తాయని, చదువులో ఆటలను అంతర్భాగం చేసుకోవాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 12 నుంచి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ భాగంగా విజయవాడలోని పటమట సీఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్-19 జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులతో ముచ్చటించారు. అనంతరం విజేతలను ట్రోఫీ, పతకాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి , రాష్ట్ర గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు, జాతీయ స్థాయి పరిశీలకులు రాజు రాణా, ఎన్టీఆర్ జిల్లా అండర్ 19 కార్యదర్శి రవికాంత్, ఆంధ్రప్రదేశ్ జట్టు కెప్టెన్ సూర్య చరిష్మా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గళా పురస్కారా పోటీలలో పాల్గొనండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర అధికార భాషా సంఘం, ఎన్‌టీఆర్ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగే తెలుగు గళ పురస్కారాల సందర్భంగా నిర్వహించే పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనపరచాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. తెలుగు గళా పురస్కారా పోటీల కరపత్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు తో కలిసి ఆవిష్కరించారు.

కరువుతో అల్లాడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మండలం గొల్లపూడిలో ఎండిన వరి పొలాలను పరిశీలించింది. నీరు లేక పంటలు ఎండిపోవడంతో పూర్తిగా నష్టపోయామని, ఎరువుల దుకాణాల్లో పడిన బాకీలు సైతం తీర్చే దిక్కు లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు వివరించారు.

లక్ష్మీపురం పొలంలో నీటి కుంటను ఆసక్తిగా పరిశీలించిన బృందం


తిరువూరు లక్ష్మీపురంలోని పొలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద వ్యవసాయ కార్మికులు తవ్విన నీటి నిల్వకుంటను బృందం సభ్యులు ఆసక్తిగా పరిశీలించి అధికారులను, కార్మికులను అభినందించారు. ఒక రోజులోనే 25 మంది వ్యవసాయ కార్మికులు మీటరు లోతు, అరు మీటర్ల వెడల్పు, పొడవులో నీటి కుంటను తవ్వి పూర్తి చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విధమైన నీటి కుంటలను ప్రతి రైతు పొలంలో తవ్వించాలని బందానికి నేతృత్వం వహిస్తున్న పంకజ్ యాదవ్ ఉపాధి హామీ చట్టం ఎపిఒ మున్నీకి జెసి సంపత్ కుమార్ ద్వారా సూచించారు. ఏప్రిల్ నుండి ఇప్పటివరకు కార్మికులకు ఎన్ని పనిదినాలు కల్పించారని పంకజ్ యాదవ్ ప్రశ్నించగా, మండలంలో 5.60 లక్షల పనిదినాలు కల్పించామని, ఇంకా 2.40 లక్షల పని దినాలు ఉన్నాయన్నాయని ఎపిఓ వివరించారు. త్వరగా ఈ పని దినాలను కూడా పూర్తి చేస్తే అదనంగా 50 పని దినాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి నాగమణమ్మ, తిరువూరు ఆర్‌డిఒ మాధవి, తహశీల్దారు సురేష్ బాబు, ఎంపిడిఒ శివ నాగేశ్వర రావు, వ్యవసాయ అధికారిణి పద్మ,, గంపలగూడెం తహశీల్దారు జి.బాలకష్ణారెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

కేంద్ర బృందానికి రైతు, కౌలు రైతు సంఘాల నేతల వినతి

వర్షాభావ పరిస్థితుల రీత్యా తీవ్రంగా దెబ్బతిన్న మిర్చి, పత్తి, వరి పంటల రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎపి కౌలు రైతు అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గంపలగూడెం మండలం గొల్లపూడి గ్రామానికి వచ్చిన కేంద్ర బందానికి వినతిపత్రం సమర్పించారు. బాధితు రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. వివిధ బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను పూర్తిగా రద్దు చేయాలని, తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుకు వీరారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు గుంటుపల్లి వీరభద్రం, సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

16న గన్నవరంలో ద్వితీయ బాలోత్సవం



బ్రోచర్లు విడుదల చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-గన్నవరం : పిల్లల అభిరుచులను, జ్ఞానతష్ణ ను ప్రోత్సహించుటకు, సజనను వెలికితీయడానికి ఈ నెల 16వ తేదీన గన్నవరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో బాలోత్సవం-ద్వితీయ పిల్లల పండుగ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో బాలోత్సవం బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అకడమిక్, సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు సంబంధిత పాఠశాలల హెచ్ఎంల దగ్గర నుంచి లెటర్ తీసుకోవాలన్నారు. టీములు 16వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు రావాలన్నారు. హాజరు అయ్యే విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయబడుననీ తెలిపారు. బాలోత్సవం కార్య నిర్వాహక కార్యదర్శి గన్నె వెంకట్రావు మాట్లాడుతూ ఆట, పాటలూ, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయనీ పుస్తకాల కుస్తీ, పాఠాల బట్టీ, హెూం వర్క్ యుద్ధం ఇదే బడిపిల్లల జీవితంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల నుంచి పిల్లలను బయటకు తీసుకువచ్చేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి క్రా వరప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల్లో విశాల భావనలు పెరగడానికి, సజనను ప్రోత్సహించటానికి గన్నవరం బాలోత్సవం (పిల్లల పండుగ) నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ బాలోత్సవంలో అకడమిక్, సాంస్కృతిక విభాగాల్లో ఈవెంట్లు జరుగుతాయని, అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులూ పాల్గొనవచ్చు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి ఘంటసాల : విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ మచిలీపట్నం హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకులు దింటకవి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కషి చేయాలన్నారు. కొంత మంది విద్యార్థులు నిర్లక్ష్య ధోరణి కలిగి ఉం టారని, విజయాల కోసం నిరంతరం శ్రమించే వారే ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలియజేశారు. గురువుల పట్ల గౌరవం చూపాలని, విద్యార్థులకు బంగారు బాట వేసేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఈ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాఠశాల ఇంచార్జ్ పి.లక్ష్మీశ్వరరావు, జె.రామారావు, ఘంటసాల, మల్లాలు చిట్టూరు హైస్కూల్లో 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువగళం ముగింపును జయప్రదం చేయాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ముగింపు సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ఎన్నికల శంఖారావంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులకు, క్లస్టర్ల యూనిటీ ఇన్చార్జులు బూతు ఇన్చార్జిలకు బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు

రైతుల పట్ల నిర్లక్ష్యం దారుణం : కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉల్లిగడ్డకు, ఆలుగడ్డ కు తేడా తెలియని ముఖ్యమంత్రి ఉండటం,తుఫాన్ కు నష్టపోయిన రైతులను పట్టించుకోని శాసన సభ్యులు ఉండటం రాష్ట్ర ప్రజలు, మచిలీపట్నం నియోజక వర్గ ప్రజల దౌర్భాగ్యం అని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తత స్థాయి సమావేశం గురువారం స్థానిక నియోజక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రెడ్ కార్పొరేట్ వేసుకుని డయాస్ మీద నుండి పంట పొలాలను పరిశీలించే ఈ ముఖ్య మంత్రి నిజంగా చరిత్ర సష్టించాడని విమర్శించారు. అలాగే మచిలీపట్నంలో మీచాంగ్ తుఫానుకు రైతులంతా అల్లాడిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని కనీసం ఒక్క రైతునన్న పరామర్శించాడా, లేదు కానీ హైద్రాబాద్లో ఓట్లు



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

వేశారని బందరులో వున్నా వారి ఓట్లు తీసేయండని కలెక్టర్ కు పిర్యాదు చేసి దాని మీద పోరాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీపార్లమెంట్ సభ్యులు,జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి జనసేన పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గ సీటును జనసేన పార్టీకి కేటాయించాలని పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ కు విజ్ఞప్తి చేశారు. రాయపూడి గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయం వద్ద మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.పొత్తులో భాగంగా జనసేన పార్టీకి అవనిగడ్డ సీట్లు కేటాయించాలని కోరగా ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారని వేణుగోపాల్ చెప్పారు.



ఉద్యానపంటల పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : మిచాంగ తుపానుతో దెబ్బతిన్న అరటి, టమాటా, బొప్పాయి పంటలకు నష్టపరిహారాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా నమోదు చేయించుకోవాలని ఉద్యానవన అధికారి నాగదేవిశ్రీ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని మామిళ్ళపల్లి, పమిడికొండలపాలెంలలో అరటి తోటలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి మాట్లాడుతూ వరి పంట పరిహారాన్ని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలనిన్నారు.

పంట నష్టం అంచనాలు నమోదు

ప్రజాశక్తి.చల్లపల్లి : తుఫాన్ కు నష్టపోయిన పంట నష్టం అంచనా తయారు చేసేందుకు మండల వ్యవసాయ అధికారిని జి.సాయిసింధు గురువారం పలు గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వ సూచనల మేరకు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని ఆమె తెలిపారు.మండలంలోని వరి సాగు చేసిన గ్రామాల్లో పర్యటించి వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.కావున రైతులు తమ వివరాలు సంభందిత వి ఏ ఏ కీ అందించాలని తెలిపారు. డిసెంబర్ 18 వ తేదీన జాబితా తయారు చేసి రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి తుది జాబితా డిసెంబర్ 22 వ తేదీన సమర్పిస్తామన్నారు .33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం ఉన్న వారిని గుర్తిస్తాం



అన్నారు .. పంట నష్టపోయిన రైతులు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పేజీ జిరాక్స్ కాపీ రైతు భరోసా కేంద్రంలో అప్ప చెప్పాలని రైతులకు సూచించారు. పంట నమోదు అయిన రైతులు మాత్రమే అర్హులని అన్నారు.

వైద్య ఖర్చులకు సాయం అందజేత

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : దివ్యాంగులకు మనోధైర్యాన్ని చ్చేందుకు మానవత ద్వారా సహకారమందిస్తున్నామని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. వీరవల్లికి చెందిన కోట రాజేష్(లేటు) స్వప్నశ్రీ దంపతుల కుమారుడు కోట బాబు మానసిక వైకల్యంతో బాధపడుతుండగా వైద్యఖర్చులకు మానవత ద్వారా గురువారం ఆర్థికసాయం అందిం చారు. మానసిక దివ్యాంగులకు అండగాఉన్నామనే మానసి కస్థైర్యాన్నించేందుకు తమ వంతుగా 5వేల ఆర్థికసాయం అందించామని కోటేశ్వరరావు తెలిపారు. అధ్యక్షుడు కూరెళ్ల సుబ్బాచారి, కార్యదర్శి కళ్లేపల్లి నారాయణరావు, ఉపాధ్యక్షుడు దయాల ప్రభాకరరావు, కోశాధికారి వడ్డి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల భవిత కేంద్రం నందు నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగ చిన్నారులకు డ్రాయింగ్, డాన్స్, పాటలు, మ్యూజికల్ చైర్స్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు ఐఇఆర్పి విజయ్ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 జగన్మోహనరావు, ఎన్ యుటు గోపాలరావు, ప్రధానోపాధ్యాయులు చలపతి, ఫిజియోథెరపిస్ట్ రామరాజు, సిజివి విజయలక్ష్మి, దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

17న సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ పిఇటి, కాంట్రాక్ట్ టీచర్ల సమావేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష ఆర్ట్.క్రాఫ్ట్.పి ఈ టి, కాంట్రాక్ట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17 న విజయవాడలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు సి. హెచ్. ఎన్. దేవేంద్ర రావు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాలలో ప్రభుత్వం వారి యాజమాన్య సంస్థలైన జిల్లా పరిషత్ ప్రభుత్వ మరియు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సుమారు 5500 మంది ఆర్ట్, క్రాఫ్ట్,ఫిజికల్ ఎడ్యుకేషన్,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల (వత్తి విద్యా బోధకులు) గా కాంట్రాక్ట్ ప్రాతిపదికిన పనిచేస్తున్నారన్నారు. కాబట్టి ఈ సమావేశానికి ముఖ్య నాయకులందరూ అని తప్పని సరిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

కోడూరులో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ నియోజకవర్గం లోని కోడూరు మండలం కోడూరు గ్రామంలో గురువారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్ చేతుల మీదగా 239 వ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.ఎస్.ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి గ్రామీణ బ్యాంకు నందు డిపాజిట్లపై అత్యధికంగా వడ్డీ ఇస్తున్న బ్యాంక్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మొదటి స్థానంలో ఉందన్నారు. బంగారు రుణాలపై అతి తక్కువ వడ్డీ సదుపాయం కలదని, వ్యవసాయ లోన్, హౌసింగ్ లోన్, ఫిక్స్ డిపాజిట్స్, సేవింగ్స్ అకౌంట్, కరెంట్ అకౌంట్ అందుబాటులో ఉన్నాయన్నారు. గుడివాడ రీజినల్ మేనేజర్ శివరామ ప్రసాద్, విజయవాడ రీజినల్ మేనేజర్ నాయుడు బ్రహ్మయ్య, కోడూరు బ్రాంచ్ మేనేజర్ ఆర్.రవికిరణ్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



మమతల పందిరి సేవా సంస్థ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : అభాగ్యుల కష్టాలు తీరిస్తూ వారి సేవలో తరిస్తున్న మమతల పందిరి సేవా సంస్థ అందరికి ఆదర్శనీయమని సీటికేబుల్ ఎండి పొట్లూరి సాయిబాబు అన్నారు.బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ ఆధ్వర్యంలో సీటికేబుల్ కార్యాలయం వద్ద బెల్లం నాగమణి,మమత పందిరి సేవా సమితి పలువురు సభ్యులతో కలిసి గురువారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మమతల పందరి సభ్యులు విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో అమతవాహిణి వాహనం ద్వారా నిరాదరణ గురైన వద్ధులు, యాచకులు, నిరుపేదలకు 150 దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మమతల పందిరి సేవా సమితి కార్యదర్శి పునుకొల్లు తేజ, సభ్యులు పడమట రామకష్ణ, కల్లూరి సుహాసిని, జంకా లలిత పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్: వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తుందని జడ్పీటీసీ గంగాభవాని అన్నారు.బాపులపాడు మండలం రేమల్లె గ్రామలోని సచివాలయం వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును గ్రామ సర్పంచ్ చౌటపల్లి భారతి,కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు, స్థానిక పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల లబ్దిపొందిన వారి వివరాలు వాటి వల్ల గ్రామ ప్రజలకు ప్రయోజనాలు గ్రామాల అభివద్ధి గురించి కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు స్థానికులకు వివరించారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌటపల్లి భారతి,ఎంపీటీసీ కొలకరి చింతయ్య, గ్రామ కన్వీనర్ అక్కినేని సత్య వర ప్రసాద్, పార్టీ నాయకులు అవిర్నేని కాశీ, కొసరాజు పూర్ణ చంద్రరావు, పామర్తి రెడ్డిమ్మ పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థి ప్రతిభ



ఫర్జానాను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మైలవరం : జె.ఎన్.టి.యు.కె ఇంటర్ కాలేజీ బాక్సింగ్ టోర్నమెంట్లో ఎల్బీఆర్ సీఈ విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు గురువారం తెలిపారు. బాక్సింగ్ మెన్ అండ్ వుమెన్ టోర్నమెంట్ కం యూనివర్సిటీ టీం సెలక్షన్స్ ట్రైలర్ ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల మూలపాడులో జరిగాయన్నారు. ఈ టోర్నమెంట్లో జేఎన్టీయూకే పరిధిలో మొత్తం 21 కాలేజీలు పాల్గొన్నాయని అందులో తమ కళాశాలకు చెందిన పర్జనా 73 కేటగిరిలో ప్రధమ స్థానంలో నిలిచిందని దీంతో యూనివర్సిటీ స్థాయిలో ఎంపికైందన్నారు. పర్జానాను ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ


బోర్డును ఆవిష్కరించిన మేయర్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్య లక్ష్మి, గురు వారం పశ్చిమ నియోజక వర్గం పరిధిలో గల 46వ డివిజన్, 145 సచివాలయంలో "వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం" , "పల్లెకు పోదాం కార్యక్రమం" లో పాల్గొని సంక్షేమ బోర్డును ఆవిష్కరించి, పాల ఫ్యాక్టరీ దగ్గర వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి శ్రద్ధ ఉంది కాబట్టే కరోనా కష్టకాలంలో కూడా ప్రతి ఒక్కరికి ఎటువంటి ఖర్చు లేకుండా కరోనా వ్యాపించకుండా కరోనా వల్ల మత్యువు చెందకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ వేయించారని, ఇప్పుడు జగన్ అన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేటట్టు చూస్తున్నారని ఇలా ప్రతి ఒక్క సంక్షేమానికి ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకొని ప్రజల పట్ల ప్రేమతో అభిమానంతో కల్పిస్తున్నారు అన్నారు. మరోవైపు ప్రతి వాడను అభివద్ధి పరుస్తూ ఎప్పుడుకప్పుడు అభివద్ధి, ప్రజల క్షేమం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మక్కువ చూపించారని అన్నారు.


మృతిచెందిన యువకులు

బైక్‌ను ఢీకొన్న బస్సు : ఇద్దరు మృతి

ప్రజాశక్తి - ఎ కొండూరు : బైక్‌పై వెళుతున్న యువకులను ఎదురుగా వస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మతి చెందిన సంఘటన కృష్ణారావు పాలెం పంచాయితీ పరిధిలోని స్పిన్నింగ్ మిల్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. ఏ కొండూరు ఎస్సై ఆర్.అంకారావు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన ఎం.చిరంజీవి (30), అదే గ్రామానికి చెందిన ఎం.రవి (25) బైక్ పై తిరువూరు నుండి మైలవరం వైపు వస్తుండగా విజయవాడ నుండి భద్రాచలం వైపు వెళుతున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో చిరంజీవి అక్కడికక్కడే మతి చెందాడు. కొన ఊపిరితో ఉన్న రవిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మతదేహాలకు శవపంచినామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మతుల కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు ఎస్ఐ అర్.అంకరావు తెలిపారు.

మలబార్‌లో మైన్ డైమండ్ ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ నందు గురువారం నుండి "మైన్ డైమండ్స్". 'షోని ప్రారంభించినట్లు షోరూమ్ మేనేజర్ ఎం . అర్జున్ తెలిపారు . ఎం. జీ రోడ్ లోని షోరూమ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియచేశారు.. ఈ డైమండ్ షోని వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించామని అన్నారు .ఈ షో ఈ నెల 14 నుంచి 19.వరకు కొనసాగుతుందని షోరూం ఎం.అర్జున్, జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్ తెలిపారు. ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామన్నరు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు


మలబార్ డైమండ్ ప్రదర్శనలో మేనేజర్, తదితరులు

జీవితకాల ఉచిత నిర్వహణ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ , బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, మా ప్రత్యేకత అన్నారు . గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందనీ వివారించారు.

కృష్ణా వర్సిటీ అథ్లెటిక్స్‌లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల ఉయ్యూరులోని ఏజీ అండ్ ఎస్‌జి సిద్ధార్థ కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో విజయవాడ కొత్తపేటలోని కెబిఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణ పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించటం తమకెంతో గర్వకారణమన్నారు. తమ విద్యార్థులైన జి.పవన్ కుమార్ హేమంత్రో లో గోల్డ్ మెడల్, అలాగే డిస్కస్లో గోల్డ్ మెడల్ కే.అనగా లక్ష్మి డిస్కస్త్రోలు గోల్డ్ మెడల్, బి.విలావణ్య అంద మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్, కె.శుభాష్ ట్రిపుల్ జంప్లో బ్రాంచ్ మెడల్ సాధించారని తెలిపారు. అంతేగాకుండా త్వరలో భువనేశ్వర్‌లో, తమిళనాడులో జరగబోయే అఖిల భారత


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు

అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్ పోటీలకు తమ విద్యార్థులైన జి.పవన్ కుమార్, కే.అనగా లక్ష్మి బి. లావణ్య ఎంపికయ్యారని తెలిపారు. వీరిని శిక్షణ ఇచ్చిన కళాశాల వ్యాయామ విద్య విభాగాధిపతి డిహేమచంద్రరావుని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ టిశ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిపిఎం రమేష్ డాక్టర్ వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

ఎన్‌టిటిపిఎస్‌లో జాతీయ ఇంధన వారోత్సవాలు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో జాతీయ ఇంధన వారోత్సవాలు సందర్భంగా సర్వీస్ బిల్డింగ్ నుండి మెయిన్ గేట్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ ఓ అండ్ యమ్, పి.నవీన్ గౌతమ్ ప్రసంగిస్తూ మనం ఇంధనాన్ని ఆదా చేసినప్పుడు, మన దేశానికి చాలా డబ్బు ఆదా అవుతుంది, మన దేశ ముడి చమురు అవసరాలలో దాదాపు 75శాతం దిగుమతుల ద్వారా తీర్చబడుతుందని తెలిపారు. దీని వల్ల సంవత్సరానికి సుమారు రూ.1.50లక్షల కోట్లు ఖర్చు అవుతున్నాయి. మనం శక్తిని ఆదాచేస్తే, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్ ప్రథమ దశ వాసుదేవ రావు, పర్యవేక్షక ఇంజినీర్ పర్యవేక్షక ఇంజినీర్, ఇ అండ్ సి మరియు బొగ్గు సంబాళింపు విభాగము టి. వి. భాస్కర రావు, డిప్యూటీ సెక్రటరీ యమ్.సుశీల, కర్మాగారాల మేనేజర్ వి. సుబ్రహ్మణ్యం, ఎనర్జీ మేనేజర్ బి. హరి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ నిర్లక్ష్యంతోనే రిజిస్ట్రేషన్ జాప్యం



ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని 438 సర్వే నెంబర్లు రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, వెంటనే ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అల్తాఫ్ రజా విజ్ఞప్తి చేశారు. కొండపల్లి మున్సిపాలిటీలో నాగార్జున కాన్వెంట్ సిమెంట్ రోడ్డు నుండి ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ఖాజీ స్థలం వరకు ఒకే సర్వేనెంబర్ అవడం, ఇందులో కొంత భాగం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన వక్ఫ్ బోర్డ్ పంజాలు, మసీదులు, దర్గాకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.బాషాఆలం పంజా, చిన్న సాయిబాబా గుడి ముందు, హజరత్ రజాక్ షావలి దర్గా,హజరత్ సులేమాన్ షా దర్గా, హజరత్ సయ్యద్ బోద్లేష దర్గా మరియు పంజా జామియా మసీదు,హజరత్ జల్ జలాలే సహేబ్ పంజా, హజరత్ బీబీ జాన్ పంజా,హైదర్ బేగ్ పంజా, తహర్ బేగ్ పంజా లు ఒకటే సర్వే నంబర్‌లో ఉన్నాయన్నారు. బాషా ఆలం పంజా స్థలంలో 2009లో అక్రమంగా కట్టడాలు జరిపినప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ 438 సర్వే నంబర్లు ట్రిబ్యునల్‌లో కేసు వేసినట్లు తెలిపారు. అప్పటి నుండి ఇప్పటివరకు సబ్ డివిజన్ చేసి 1995 యాక్ట్ ప్రకారంగా నోటీసులు ఇచ్చినప్పటికీ కూడా 55 నోటీస్ ఆర్డీవోకి, అప్పటి సబ్ కలెక్టర్ ధర్మారెడ్డి ఉన్నప్పుడు 55 నోటీస్‌ని ఇప్పటివరకు పరిష్కారం చేయకుండా, సబ్ డివిజన్ చేసి బోర్డుకు సంబంధించిన ఆస్తులు సర్వే చేయించి, రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం చేయవచ్చన్నారు. ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవ తీసుకొని రెవెన్యూ మైనార్టీ శాఖ అధికారులతో సమన్వయం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అల్తాఫ్ రజా కోరారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విజయవాడ నగరం ప్రసాదంపాడుకు చెందిన కొర్రపాటి లక్ష్మీబాయమ్మ ఆలయ కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు సూచనల మేరకు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్‌కు రూ.1.25 లక్షలు విరాళాన్ని గురువారం అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందించారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండలంలోని దొడ్డదేవరపాడు - అల్లూరు గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.33 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలను ప్రగతి పథంలో నడిపించి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగానే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని తెలిపారు.

మార్కెట్లోకి కియా కారు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా మొదటిసారిగా అత్యధికంగా అమ్ముడవుతున్న కియా సోనెట్ వరల్డ్ ప్రీమియం కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు కియా మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బలమైన 15 హై సేఫ్టీ ఫీచర్లతో సోనెట్ ఇపుడు 25 కంటే ఎక్కువ భద్రతా ప్రమాణాలను కలిగిఉంటుందని తెలిపారు. కియా కార్లకు రోజు రోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సరికొత్తగా ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అన్ని డీలర్‌షిప్‌లలోనూ ఈకారు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కియా కార్ల వినియోగదారులు, ఇతర వినియోగ దారులు ఈకార్ల గురించి తెలుసుకో వచ్చని తెలిపారు. రానున్న కాలంలో ఇంకా అన్ని ఫీచర్లతో కలిపి నూతన వెర్షన్‌లను తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

గణాంక నిపుణులకు మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గణాంక నిపుణులుగా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని గణాంకశాస్త్రం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆంధ్రా లయోలాకళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్ కిరణ్ అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగనున్న 'సంఖ్య - 2023' జాతీయ స్థాయి సదస్సును గురువారం ఉదయం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గణాంకాలు సంఖ్యల శాస్త్రం అని, మనల్ని మనం ఎలా ప్రేమించుకోకవాలి, మనిషి పట్టుక, మరణం మధ్య జీవితాన్ని ఏవిధంగా సమన్వయం చేసుకోవాలో విద్యార్థులకు తెలియచేశారు. కళాశాల సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నున్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ డేటా విశ్లేషణలో స్టాటిస్టిక్స్ సబ్జెక్టు యొక్క ఆక్యుపెన్సీని వారి ముందు ఉంచడం ద్వారా ఆయన విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

టాలీ ప్రైమ్ 4.0 ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిరంతరం పెరుగుతున్న వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టాలీ సొల్యూషన్స్ సరికొత్తగా టాలీ ప్రైమ్ 4.0ను ఆవిష్కరించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపార యజమానులకు, తుది వినియోగదారులకు అసమానమైన అనుభవాన్ని అందించేందుకు గాను టాలీ విజన్‌కు అనుగుణంగా ఈఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. రెండు మూడేళ్ల కస్టమర్ బేస్‌లో 50 శాతం వృద్ధిని, 40 శాతం సీఏజీఆర్‌ను సాధించడానికి కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సహజమైన, శక్తివంతమైన, డ్యాష్ బోర్డులు, ఎం.ఎస్. ఎక్సెల్, వాట్సాప్ కోసం సౌకర్యవంతమైన డేటాను కొత్తగా టాలీ 4.0 ఆవిష్కరించినట్లు తెలిపారు. వ్యాపార అవసరాలకు అనుగుణంగా రానున్న కాలంలో మార్పులను బట్టి సరికొత్త ఆవిష్కరణలను చేయనున్నామని తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర' కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట: ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఆటలకు సంబంధించిన కిట్లను మండలంలోని అన్ని సచివాలయాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ ఎంఈఓ సుధాకర్ జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి ఎంపీపీ పిల్లి మెర్సి వనజాక్షి కేడీసీసీ డైరెక్టర్ భూక్యరాణి స్కూల్ పిఈటీ ఉన్నారు.